TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 65 | శనివారం 04 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## అమర్‌నాథ్ యాత్రికులకు ప్రధాని శుభాకాంక్షలు..

**'ఐదు సంకల్పాలు' స్వీకరించాలని పిలుపు**

జమ్మూ– కశ్మీర్‌లో నేటి (శుక్రవారం) నుంచి ప్రారంభమైన వార్షిక అమర్‌నాథ్ యాత్రను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర యాత్రను ఒక 'గొప్ప భాగ్యం'గా అభివర్ణించిన ప్రధాని, భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన జాతీయ భావనతో భక్తులు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు.

వార్త 2లో

## పాలమూరు పౌరుషమా? కల్వకుంట్ల పౌరుషమా చూసుకుందాం

తెలంగాణ అప్పులపై మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చకు సిద్ధమయ్యారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని.. సాయంత్రం 5 గంటలకు వస్తానని బీఆర్ఎస్ నేతలకు మరోసారి సవాల్ విసిరారు. 'మీరు సిద్ధమైతే ముందే చెప్పండి. నా లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తా. మీ లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తారా? బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? కేసీఆర్ రాకపోతే జూపల్లి చెప్తున్న లెక్కలు తప్పని మీడియాతో చెప్పమనండి. ఖబడ్దార్.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్.. పాలమూరు పౌరుషమా? కల్వకుంట్ల పౌరుషమా చూసుకుందాం' అంటూ ఛాలెంజ్ చేశారు.'నేనెక్కడికీ పారిపోలేదు. పారిపోయే లక్షణం నాకు లేదు. నా మాటకు కట్టుబడి ఉన్నాను. ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్‌లాగా కేటీఆర్, హరీశ్ వ్యవహరిస్తున్నారు.

వివరాలు 2లో..

'మీరు సిద్ధమైతే ముందే చెప్పండి

నా లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తా

మీ లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తారా?

ఖబడ్దార్.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్..

'నేనెక్కడికీ పారిపోలేదు.

పారిపోయే లక్షణం నాకు లేదు.

నా మాటకు కట్టుబడి ఉన్నాను.

మంత్రి జూపల్లి సవాల్






## మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు.. అలాంటి వాళ్లు హిందువులే..

మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. విదేశీ పేరు, పౌరసత్వం ఉన్నంత మాత్రాన హిందూ గుర్తింపును నిరాకరించలేమని తేల్చి చెప్పింది. హిందూ మతాన్ని స్వీకరించడానికి ఎలాంటి సర్టిఫికెట్లు, ప్రత్యేక వేడుకలు అవసరం లేదని మద్రాస్ హైకోర్టు అభిప్రాయపడింది.

## అప్పులతో తెలంగాణను సర్వనాశనం చేశారు..

**బీఆర్ఎస్‌పై భట్టి విక్రమార్క ఫైర్**




2


మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. బీఆ ర్ఎస్ పాలనలో అప్పులపై కేసీఆర్ స్పందించాలన్నారు. ఈరోజు(శు క్రవారం) భట్టి మీడియాతో మాట్లా డుతూ.. బీఆర్ఎస్ హయాంలో మొత్తం అప్పు రూ.8.21 లక్షల కోట్లు అని.. మొత్తం అప్పుల్లో గత ప్రభుత్వ బకాయిలు ఉన్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి మండిపడ్డారు.

## మంత్రులు గోల్ కొడతామని.. సెల్ఫ్ గోల్ అయ్యారు: హరీశ్ రావు

తెలంగాణ అప్పులకు సంబంధించి మంత్రి జూపల్లి కృష్ణారావు రాసిన లేఖపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర అప్పులపై మంత్రి జూపల్లి పంపిన వాట్సాప్ లేఖ అందిందని తెలిపారు. అప్పులపై మంత్రి, ముఖ్యమంత్రి మాటలు విరుద్ధంగా ఉన్నాయన్నారు. అప్పులపై అసెంబ్లీలో తాను మాట్లాడిన వీడియో, ముఖ్యమంత్రి మాట్లాడిన వీడియో జూపల్లికి పంపినట్లు చెప్పారు. మంత్రి లెక్క ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అప్పు రూ. 1.77 లక్షల కోట్లు అని.. =దీ× లెక్కల ప్రకారం రూ. 1.86 లక్షల కోట్లు అని తెలిపారు.



2



2

## ఇరాన్ అగ్రనేతలను కాపాడిన అమెరికా.. సంచలన విషయాలు వెలుగులోకి!

పశ్చిమాసియా సంక్షోభంలో సరికొత్త అంతర్జాతీయ రహస్యాలు వెలుగులోకి వచ్చాయి. ఇవి.. అమెరికా, ఇజ్రాయెల్ మైత్రి బీటలు వారిందని చెప్పేందుకు మరింత ఊతమిచ్చేలా ఉన్నాయి. ఇరాన్ అగ్రనేతలు, శాంతి చర్చల ప్రతినిధులైన విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘెర్ గాలిబాఫ్ లపై ఇజ్రాయెల్ వేసిన 'హత్య ప్రణాళిక' ను అమెరికా ముందే పసిగట్టి, ఇరాన్‌ను అప్రమత్తం చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడినట్లు వెల్లడించింది.



2

## గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటుకు కుట్ర.. 8 మంది అరెస్ట్..

గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటు కోసం ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మహ్మద్ చేసిన కుట్ర వెలుగులోకి వచ్చింది. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్.. గుజరాత్, మధ్యప్రదేశ్‌లో 8 మందిని అరెస్ట్ చేసింది.

## బిఆర్ఎస్, బిజెపి ఒక్కటేనని అందరికీ తెలుసు: మహేష్ గౌడ్

హైదరాబాద్:

వాస్తవాలు చెప్తుంటే బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తప్పుదోవ పట్టిస్తున్నారని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. మాజీ సిఎం కెసిఆర్ ప్రభుత్వ అప్పులు లెక్కలతో సహా చెప్పామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని వాళ్లని గద్దె దింపారని, కాళేశ్వరం పేరిట రూ. 1.20 లక్షల కోట్లు బూడిదలో పోశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. బిఆర్ఎస్, బిజెపి ఒక్కటేనని అందరికీ తెలుసు అని బిజెపి పాలనలో అదానీ, అంబానీ మాత్రమే అభివృద్ధి చెందారని తెలియజేశారు. దేవుని పేరు చెప్పి మోసం చేస్తే..రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు.





2 లో..

## పాకిస్తాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. 40 మంది మృతి

# పాలమూరు పౌరుషమా? కల్వకుంట్ల పౌరుషమా చూసుకుందాం

'మీరు సిద్ధమైతే ముందే చెప్పండి

నా లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తా

మీ లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తారా?

ఖబడ్దార్.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్..

'నేనెక్కడికీ పారిపోలేదు. పారిపోయే లక్షణం నాకు లేదు.

నా మాటకు కట్టుబడి ఉన్నాను.

మంత్రి జూపల్లి సవాల్



హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ అప్పులపై మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చకు సిద్ధమయ్యారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని.. సాయంత్రం 5 గంటలకు వస్తానని బీఆర్ఎస్ నేతలకు మరోసారి సవాల్ విసిరారు. 'మీరు సిద్ధమైతే ముందే చెప్పండి. నా లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తా. మీ లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తారా? బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? కేసీఆర్ రాకపోతే జూపల్లి చెప్తున్న లెక్కలు తప్పని మీడియాతో చెప్పమనండి. ఖబడ్దార్.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్.. పాలమూరు పౌరుషమా? కల్వకుంట్ల పౌరుషమా చూసుకుందాం' అంటూ ఛాలెంజ్ చేశారు. 'నేనెక్కడికీ పారిపోలేదు. పారిపోయే లక్షణం నాకు లేదు. నా మాటకు కట్టుబడి ఉన్నాను. ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్‌లాగా కేటీఆర్, హరీశ్ వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర అప్పు రూ.3,17,015 కోట్ల అని ఒకసారి, రూ.3,85,045 కోట్లు అని మరోసారి అసెంబ్లీలో కేటీఆర్ అన్నారు. రాష్ట్ర అప్పు రూ.4, 26,499 కోట్లు అని ఒకసారి.. రూ.4,17, 496 కోట్లు అని మరోసారి హరీశ్ అసెంబ్లీలో అన్నారు. కేసీఆర్ దిగిపోయే సరికి రూ.8,21, 651 కోట్ల అప్పు ఉంది. నేను చెప్తున్న లెక్కలు తప్పు అయితే మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాను. కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులను కేటీఆర్, హరీశ్ ఎందుకు చెప్పడం లేదు. మిషన్ భగీరథ కోసం తెచ్చిన అప్పులు ప్రజలు కడతారా?' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అబద్ధాలు చెప్పే వాడిని కాదని మంత్రి తెలిపారు. ఆత్మ గౌరవం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. ఉద్యోగానికి రాజీనామా చేసి వ్యవసాయం చేసుకునే వాడినని తెలిపారు. రాజకీయాల నుంచి వ్యాపారంలోకి రాలేదని.. వ్యాపారం చేసి రాజకీయాల్లోకి వచ్చినట్లు జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.

# అమర్‌నాథ్ యాత్రికులకు ప్రధాని శుభాకాంక్షలు..

'ఐదు సంకల్పాలు' స్వీకరించాలని పిలుపు



ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

జమ్మూ- కశ్మీర్‌లో నేటి (శుక్రవారం) నుంచి ప్రారంభమైన వార్షిక అమర్‌నాథ్ యాత్రను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర యాత్రను ఒక 'గొప్ప భాగ్యం'గా అభివర్ణించిన ప్రధాని, భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన జాతీయ భావనతో భక్తులు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. శివభక్తులను ఉద్దేశించి రాసిన లేఖను ఎక్స్ (శ) వేదికగా పంచుకుంటూ పీఎం మోదీ పలు కీలక విషయాలను ప్రస్తావించారు. 'పవిత్రమైన అమర్‌నాథ్ యాత్రలో పాల్గొనడం ఒక గొప్ప భాగ్యం. ప్రతి సంవత్సరం 'బాబా బర్ఫానీ' (మంచు లింగం)ని నేరుగా దర్శించుకునే ఈ అవకాశం లక్షలాది మంది శివభక్తులకు అత్యంత పవిత్రమైన, మరపురాని అనుభూతిని ఇస్తుంది. ఈ సంవత్సరం యాత్రకు సిద్ధమవుతున్న భక్తులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.' అని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు.

### భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వం, భిన్నత్వంలో ఏకత్వం

ఈ యాత్ర భారతదేశ ఆధ్యాత్మిక సంప్రదాయంలో ఒక శాశ్వతమైన అధ్యాయమని ప్రధాని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా సనాతన సంస్కృతిని అనుసరించే లక్షలాది మంది భక్తులు ప్రతి ఏటా బాబా అమర్‌నాథ్ ఆశీస్సుల కోసం జమ్మూ కశ్మీర్‌కు వస్తుంటారని గుర్తుచేశారు. వివిధ ప్రాంతాలు, విభిన్న భాషలు, భిన్నమైన ఆచారాలు ఉన్నప్పటికీ.. మహాదేవుని ఆశీస్సులు పొందాలనే ఒకే ఒక సంకల్పంతో భక్తులంతా ఇక్కడికి తరలివస్తారని, ఈ రెండు నెలల కాలంలో బాబా బర్ఫానీ పవిత్ర సన్నిధిలో భారతదేశ 'భిన్నత్వంలో ఏకత్వం' అనే అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుందని మోదీ అన్నారు. ఈ యాత్ర సజావుగా సాగడానికి అహర్నిశలు శ్రమిస్తున్న భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూ కశ్మీర్ పోలీస్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు ఆరోగ్య కార్యకర్తలు, పరిపాలనా అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్లకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అప్పులతో తెలంగాణను సర్వనాశనం చేశారు..

## బీఆర్ఎస్‌పై భట్టి విక్రమార్క ఫైర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో అప్పులపై కేసీఆర్ స్పందించాలన్నారు. ఈరోజు(శుక్రవారం) భట్టి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో మొత్తం అప్పు రూ.8.21 లక్షల కోట్లు అని.. మొత్తం అప్పుల్లో గత ప్రభుత్వ బకాయిలు ఉన్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి మండిపడ్డారు. మంత్రిగా పనిచేశానని మర్చిపోయి మరీ హరీశ్ మాట్లాడు తున్నారని.. అనేక అంశాలపై అబద్ధాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తేవాలన్నారు. బీఆర్ఎస్ నేతల అబద్ధాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాల పునాదులపై పదేళ్లు పరిపాలించారని.. బీఆర్ఎస్ చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విరుచుకుపడ్డారు. అప్పుల భారం రాష్ట్రంపై వేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. 40 మంది మృతి

ఇస్లామాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఖైబర్ పఖ్తుంఖ్వాలో బస్సు లోయలో పడి 40 మంది మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ఎక్కువ మంది చిన్నారులు, మహిళలు ఉన్నారు. శుక్రవారం తెల్లవారుజామున బలోచిస్థాన్-ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సుల మధ్య దారాసర్ ప్రాంతంలో బస్సు అదుపు తప్పి లోయలో పడినట్లు బలోచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రింద్ తెలిపారు. బస్సు క్వెట్టా నుంచి ఇస్లామాబాద్‌కు ప్రయాణికులతో వెళు తుండగా.. మార్గ మధ్యంలో మరో బస్సు బ్రేక్ డౌన్ అయింది. అందులోని ప్రయాణికులను కూడా ఈ బస్సులో ఎక్కించుకున్నారని షాహిద్ తెలిపారు. సామర్థ్యానికి మించి బస్సు ప్రయాణిస్తుండటంతో అదుపు తప్పి లోయలోకి పడిపోయినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు.

# మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు.. అలాంటి వాళ్లు హిందువులే..

తమిళనాడు: అన్వేషనేత్రం ప్రతినిధి

మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. విదేశీ పేరు, పౌరసత్వం ఉన్నంత మాత్రాన హిందూ గుర్తింపును నిరాకరించలేమని తేల్చి చెప్పింది. హిందూ మతాన్ని స్వీకరించడానికి ఎలాంటి సర్టిఫికెట్లు, ప్రత్యేక వేడుకలు అవసరం లేదని మద్రాస్ హైకోర్టు అభిప్రాయపడింది. ఈ మేరకు తమిళనాడు దేవాదాయ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ, అమెరికా పౌరురాలు లారా ఫ్రాన్సెస్ అయ్యంగార్‌ను హిందూ భక్తురాలిగానే పరిగణించాలని ఆదేశించింది. లారా ఫ్రాన్సెస్‌ను 'అమెరికన్ క్రైస్తవ మహిళ'గా పేర్కొంటూ తమిళనాడు దేవాదాయ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. విదేశీయులు అనగానే క్రైస్తవులని అంచనా వేయడం తప్పు అని తెలిపింది. మనఃస్ఫూర్తిగా మతాన్ని ఆచరిస్తూ, హిందూ జీవన విధానాన్ని పాటిస్తే వారు హిందువులే అవుతారని స్పష్టం చేసింది. ఈ మేరకు తంజావూరు ఆలయంలో హిందూ మహిళలకు ఉండే అన్ని పూజా, దర్శన హక్కులు అమెరికన్ మహిళకు కూడా వర్తిస్తాయని తేల్చి చెప్పింది. ఆగమ శాస్త్రాలు, ఆలయ నిబంధనలకు లోబడి విదేశీ హిందూ భక్తురాలికి సమాన హక్కులు కల్పించాలని మద్రాస్ హైకోర్టు హుకుం జారీ చేసింది.

# నార్సింగి పోలీస్ స్టేషన్ నుంచి తప్పించుకున్న నిందితుడు... హర్యానాలో అరెస్టు

హైదరాబాద్:

నార్సింగి పోలీస్ స్టేషన్ కస్టడీ నుంచి తప్పించుకు తిరుగుతున్న అంతర్రాష్ట్ర గంజాయి నిందితుడు ముజఫర్‌ను సైబరాబాద్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ (సీపీ) రమేష్ ప్రెస్ మీట్‌లో వెల్లడించారు. ?బాత్‌రూమ్ అద్దాలు పగలగొట్టి పరారి?కొద్దిరోజుల క్రితం నార్సింగి పోలీసులు గంజాయి కేసులో ముజఫర్ అనే నిందితుడిని అరెస్ట్ చేసి విచారణ నిమిత్తం స్టేషన్‌లో ఉంచారు. అయితే, పోలీసుల కన్నుగప్పి బాత్‌రూమ్‌లోకి వెళ్లిన నిందితుడు, అక్కడి కిటికీ అద్దాలను పగలగొట్టి అత్యంత నాటకీయంగా పోలీస్ కస్టడీ నుంచి పరారయ్యాడు. పోలీస్ స్టేషన్ నుంచే నిందితుడు తప్పించుకోవడంతో సైబరాబాద్ పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. సిపి రమేష్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. సాంకేతిక పరిజ్ఞానం, నిఘా వర్గాల సమాచారంతో నిందితుడి కదలికలను పోలీసులు నిరంతరం పర్యవేక్షించారు. ఈ క్రమంలో నిందితుడు ముజఫర్ తన భార్యతో కలిసి పోలీసులకు దొరకకుండా ఉండేందుకు ఢిల్లీకి పారిపోతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. ?హర్యానాలో అదుపులోకి..?వెంటనే అలర్ట్ అయిన సైబరాబాద్ ప్రత్యేక బృందాలు నిందితుడిని వెంబడించాయి. హర్యానా సరిహద్దుల్లో నిందితుడిని, అతని భార్యను పోలీసులు విజయవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని హైదరాబాద్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ?సిపి రమేష్ ప్రకటన: "నిందితుడు ఎంతటి చాకచక్యంగా తప్పించుకున్నా, అంతే వేగంగా సాంకేతికతను ఉపయోగించి హర్యానాలో పట్టుకోవడం జరిగింది.

# ఇరాన్ అగ్రనేతలను కాపాడిన అమెరికా.. సంచలన విషయాలు వెలుగులోకి!

వాషింగ్టన్, అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమాసియా సంక్షోభంలో సరికొత్త అంతర్జాతీయ రహస్యాలు వెలుగులోకి వచ్చాయి. ఇవి.. అమెరికా, ఇజ్రాయెల్ మైత్రి బీటలు వారిందని చెప్పేందుకు మరింత ఊతమిచ్చేలా ఉన్నాయి. ఇరాన్ అగ్రనేతలు, శాంతి చర్చల ప్రతినిధులైన విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘెర్ గాలిబాఫ్ లపై ఇజ్రాయెల్ వేసిన 'హత్య ప్రణాళిక' ను అమెరికా ముందే పసిగట్టి, ఇరాన్‌ను అప్రమత్తం చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడినట్లు ఓ నివేదిక వెల్లడించింది. ప్రముఖ అంతర్జాతీయ పత్రిక 'ది న్యూయార్క్ టైమ్స్' (ౘ) ఈ రక్షణ రహస్యాలను బహిర్గతం చేసింది. ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీని ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో హతమార్చిన తర్వాత, ఇరాన్ ఉన్నత స్థాయి నాయకత్వాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని ఇజ్రాయెల్ వ్యూహం రచించింది. అయితే, ఏప్రిల్ 8న జరిగిన మొదటి తాత్కాలిక కాల్పుల విరమణ తర్వాత అమెరికాతో అణు, శాంతి చర్చలు జరపడానికి ఇరాన్ తరఫున అరాగ్చీ, గాలిబాఫ్ బాధ్యతలు చేపట్టారు. ఇది ఇజ్రాయెల్‌కు ససేమిరా ఇష్టం లేదు.

### మిడ్-ఎయిర్ డ్రామా.. గాలిబాఫ్ విమానం అత్యవసర ల్యాండింగ్

న్యూయార్క్ టైమ్స్ నివేదిక ప్రకారం.. ఏప్రిల్ 12న ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ గాలిబాఫ్ పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్‌తో చర్చలు ముగించుకుని తిరిగి ఇరాన్‌కు విమానంలో ప్రయాణమయ్యారు. గాలిబాఫ్ ప్రయాణిస్తున్న విమానాన్ని కూల్చివేయడానికి ఇజ్రాయెల్‌కు చెందిన రెండు ఫైటర్ జెట్స్ ఇరాక్ మీదుగా ఇరాన్ వైమానిక పరిధిలోకి ప్రవేశించాయి. ఈ నిఘా సమాచారాన్ని అమెరికా ఇంటెలిజెన్స్ ముందే గుర్తించి, ప్రాంతీయ దేశాల (పాకిస్థాన్, ఖతార్) మధ్యవర్తుల ద్వారా ఇరాన్ ప్రభుత్వానికి అత్యవసర హెచ్చరికలు పంపింది. సమాచారం అందిన వెంటనే ఇరాన్ రక్షణ దళాలు గాలిబాఫ్ విమానాన్ని టెహ్రాన్‌కు వెళ్లకుండా దారి మళ్లించి, ఈశాన్య ప్రాంతంలోని 'మషద్' (మీఖంష్ట్రష్ఘుఃం) నగరంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయించాయి. ఆ తర్వాత గాలిబాఫ్ రోడ్డు మార్గంలో సురక్షితంగా టెహ్రాన్ చేరుకున్నారు.

### ఇజ్రాయెల్‌ను అమెరికా ఎందుకు అడ్డుకుంది?

ఇరాన్‌తో శాంతి చర్చలు జరుపుతున్న సమయంలో ఆ దేశ ప్రధాన దౌత్యవేత్తలను ఇజ్రాయెల్ హతమరిస్తే, చర్చలు పూర్తిగా దారి తప్పి, అమెరికా కూడా నేరుగా ఇరాన్‌తో పెద్ద ఎత్తున యుద్ధంలోకి దిగాల్సి వస్తుందని వాషింగ్టన్ భయపడింది. 'వారినీ చంపేస్తే ఇక మనం శాంతి చర్చలు జరపటానికి ఇరాన్‌లో ఒక్క నేత కూడా మిగలడు' అని పాకిస్థాన్ దౌత్యవేత్తలు కూడా అమెరికాకు స్పష్టం చేశారు. దీంతో అమెరికా స్వయంగా రంగంలోకి దిగి ఇజ్రాయెల్‌ను వెనక్కి తగ్గాలని ఆదేశించిందని కూడా సదరు నివేదిక వెల్లడించింది. ఇదిలా ఉంటే, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ గాలిబాఫ్ ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడం ఇదే మొదటిసారి కాదు. జూన్ 2025లో జరిగిన 12 రోజుల యుద్ధంలో, అలాగే ఈ ఏడాది జరిగిన ఘర్షణల్లో ఇరాన్ భూగర్భ బంకర్లపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల శిథిలాల నుంచి గాలిబాఫ్ రెండుసార్లు ప్రాణాలతో బయటపడ్డారు.

# మంత్రులు గోల్ కొడతామని.. సెల్ఫ్ గోల్ అయ్యారు: హరీశ్ రావు

సంగారెడ్డి, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ అప్పులకు సంబంధించి మంత్రి జూపల్లి కృష్ణారావు రాసిన లేఖపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర అప్పులపై మంత్రి జూపల్లి పంపిన వాట్సాప్ లేఖ అందిందని తెలిపారు. అప్పులపై మంత్రి, ముఖ్యమంత్రి మాటలు విరుద్ధంగా ఉన్నాయన్నారు. అప్పులపై అసెంబ్లీలో తాను మాట్లాడిన వీడియో, ముఖ్యమంత్రి మాట్లాడిన వీడియో జూపల్లికి పంపినట్లు చెప్పారు. మంత్రి లెక్క ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అప్పు రూ.1.77 లక్షల కోట్లు అని.. =దీ× లెక్కల ప్రకారం రూ.1.86 లక్షల కోట్లు అని తెలిపారు. సీఎం రేవంత్ అసెంబ్లీలో చెప్పిన ప్రకారం రూ.3.47 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయన్నారు.

### జూపల్లి సవాల్‌పై..


పూటకో సవాల్.. రోజుకో అడ్రస్‌లా మంత్రి జూపల్లి తీరు ఉందని హరీశ్ వ్యాఖ్యానించారు. నిన్న తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పింది జూపల్లే అని.. మాటమార్చి గన్‌పార్క్‌కు వెళ్లారన్నారు. గన్‌పార్క్‌కు రాకుండా తమను పోలీసులు అడ్డుకున్నారన్నారు. చర్చకు కేసీఆర్ రావాలని ఇప్పుడు అంటున్నారని తెలిపారు. మంత్రులు గోల్ కొడతామని సెల్ఫ్ గోల్ అయ్యారని మాజీ మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా సుంకరి జనార్ధన్

అన్వేషనేత్రం,సూర్యాపేట జులై 3 :



సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా సుంకరి జనార్ధన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే మందుల సామెల్ డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య మాజీ డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు మండల వ్యాప్తంగా ఉన్నప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలను అన్ని విధాల ఆదుకుంటానని అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాలుఅర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తానని అన్నారు.





న్యూఢిల్లీ:లి ఢిల్లీ రమేష్, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార ఙ పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, అలాగే రాష్ట్ర ప్రగతికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై వారు విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించగా, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఢిల్లీ రమేష్ అభినందించారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్ర ప్రగతికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.










**నకిరేకల్ :-**

నకిరేకల్ పట్టణంలోని గీత మందిరంలో నిర్వహించిన కేతపల్లి, నకిరేకల్ మరియు కట్టంగూర్ మండలాల బూత్ లెవల్ ఆఫీసర్లు (దీూాలు), బూత్ లెవల్ ఏజెంట్లకు సంబంధించిన ా×= (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై అవగాహన సదస్సు కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి బూత్ స్థాయి అధికారి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అలాగే ఓటరు నమోదు, మార్పులు, తొలగింపుల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నూతన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు..

పాలకుర్తి మండలం తొర్రూరు ళిజేరి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పులి స్వర్ణ--రాజు, గోనె అనసూర్య--బుచ్చయ్య, పులి రేణుక--యాకయ్య, రాగేరు భాగ్యమ్మ--గుట్టయ్య దంపతుల నూతన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే ప్రారంభించి, గృహప్రవేశం సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే దిశగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# కొరటికల్ గ్రామం నుండి ఉప్పల్ వరకు నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం -- ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య

**స్వయంగా ఆర్టిసి బస్సును నడుపుతూ బస్ సర్వీస్ ప్రారంభోత్సవం.**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం కొరటికల్ గ్రామంలో నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు శుక్రవారం ప్రారంభించారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళల చిరకాల కోరిక మేరకు కొరటికల్ గ్రామం నుండి ఉప్పల్ వరకు ఈ నూతన బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకురావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వయంగా బీర్ల ఐలయ్య గారు బస్సు నడుపుతూ బస్సు సర్వీస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కొరటికల్ నుండి ఉప్పల్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ బస్సు సర్వీసు





ద్వారా ప్రతిరోజూ ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, మహిళలు, వృద్ధులు ఎంతో ప్రయోజనం పొందుతారని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్న ఆయన, రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారి సహకారంతో ఆలేరు నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన ఆర్టీసీ సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలకు అవసరమైన గ్రామీణ రహదారులపై కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించడం, ఇప్పటికే ఉన్న సర్వీసులను బలోపేతం చేయడం ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు. గతంలో నష్టాల్లో ఉన్న తెలంగాణ ఆర్టీసీని ప్రజా పాలన ప్రభుత్వం సమర్థవంతమైన నిర్ణయాలతో క్రమంగా లాభాల బాట పట్టించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయడం ద్వారా లక్షలాది మంది మహిళలకు ఆర్థిక భారం తగ్గిందని, ఇది ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నాపై నమ్మకం ఉంచి నన్ను తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించినగౌరవ తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామేలు అన్న గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు





నా నియమకానికి సహకరించిన.
పిసిసి అధ్యక్షులు
మహేష్ కుమార్ గౌడ్ గారికి
భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు
ఉత్తంకుమార్ రెడ్డి గారికి
రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు
కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి.
భువనగిరి పార్లమెంట్ సభ్యులు
చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి
సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
గుడిపాటి నర్సన్న గారికి.
రైతు సంక్షేమ కమిషన్ మెంబర్
చెవిటి వెంకన్న యాదవ్ గారికి.
మరియు తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు

ఇట్లు
మీ..
సుంకరి జనార్ధన్
తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

# చిన్న కందుకూరు స్టేజ్ వద్ద నూతన బస్టాండ్‌ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు.

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు స్టేజ్ వద్ద నూతనంగా నిర్మించిన బస్టాండ్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు





ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ బస్టాండ్‌ను దివంగత శ్రీమతి గుంటుకు యశోధమ్మ -- యాదగిరి రెడ్డి గార్ల జ్ఞాపకార్థం జనగాం శ్రీ ఉపేందర్ రెడ్డి గారు స్వంత నిధులతో నిర్మించి సమాజానికి అందించడం అభినందనీయమని బీర్ల అయిలయ్య గారు కొనియాడారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణికులు ఎండ, వర్షాలకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు బస్టాండ్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అలాగే దాతృత్వంతో ముందుకు వచ్చి ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాన్ని అందించిన జనగాం ఉపేందర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారు. దివంగత యశోధమ్మ -- యాదగిరి రెడ్డి గార్ల స్మృతిని చిరస్థాయిగా నిలిపే విధంగా నిర్మించిన ఈ బస్టాండ్ గ్రామ ప్రజలకు ఎన్నో సంవత్సరాల పాటు సేవలందిస్తుందని అన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆస్తులను, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా నిర్మించిన వసతులను సంరక్షించుకోవాలని, పరిశుభ్రంగా ఉంచాలని బీర్ల అయిలయ్య గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, దాత కుటుంబ సభ్యులు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఆత్మీయతకు అద్దం తెలంగాణ భాష




తెలంగాణ ఆత్మీయతకు.. అద్దం. తెలంగాణ భాష. తెలంగాణ యాస భాషను అవహేళన చేయడం వెక్కిరించడం అంటే.. తెలంగాణ సమాజాన్ని అవమానించడమే అవుతుంది. ఇటువంటి అనేక అవమానాలను తెలంగాణ గడ్డ ఆరు దశాబ్దాలుగా ఎదుర్కొన్నది. నిజానికి తెలంగాణ యాసభాషలో జీవం ఉన్నది. ప్రతీ ఒక్కరినీ ప్రేమగా గుండెలకు హత్తుక్కొని గొప్ప భరోసా చెప్పినట్లుంటుంది. పరాయి వారిని సైతం చేరదీసే గొప్ప సంస్కృతి తెలంగాణది. తెలంగాణ ప్రజల నిస్వార్థ జీవన విధానంలో నుంచి పుట్టిందే ఈ భాష. తెలంగాణకు యాస భాషనే కిరీటం. తెలంగాణకు ఉన్న గొప్ప చరిత్ర అంతా యాస భాషలోనే కన్పిస్తుంది. ఏ స్వార్థం లేని జీవన విధానం నుంచి వస్తున్న తెలంగాణ స్వచ్ఛమైన సంపద తెలంగాణ యాసభాష. తెలంగాణ భాష అందరికీ సులువుగా అర్థం అయ్యేలా ఉంటుంది. అందరినీ తనవారుగా చేరదీసే గొప్పతత్వం తెలంగాణ గడ్డది. తెలంగాణ గడ్డను హేళన, అవహేళనలతో ఆరు దశాబ్దాలుగా ఆగం చేస్తూ వచ్చారు. ఫలితంగా తెలంగాణ తరతరాల వారసత్వ సంస్కృతి, సాంప్రదాయాలు, తెలంగాణ అస్తిత్వాన్ని అంతా అణచివేయబడింది. ఆ అణచివేతను తట్టుకోలేకనే ఆత్మగౌరవ బతుకుల కోసం మా సంస్కృతి, సాంప్రదాయాలు, పాలన కోసం ఉవ్వెత్తున ఉద్యమం సాగింది. బలవంతంగా కలిపిన ఆంధ్ర – తెలంగాణ రాష్ట్రాలను కలిపి తెలంగాణ అస్తిత్వాన్ని కనమరుగు చేస్తున్న తరుణంలో అస్తిత్వ పోరాటం జరిగి పరాయి ఆధిపత్యానికి ఇడుపు కాయితం ఇచ్చి ఇప్పుడు స్వేచ్ఛగా తెలంగాణ ప్రపంచ దేశాలలో తన అస్తిత్వాన్ని చాటుకుంటుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా తెలంగాణ మీద ఇంకా కొందరి అవహేళనలు, వ్యంగ్యపు మాటలతో తెలంగాణ గౌరవాన్ని దెబ్బతీయాలనే కుట్రలు రోజురోజుకు ఎక్కువే అవుతున్నాయి. తెలంగాణ ఏర్పడిన తరువాత ఈ పుష్కర కాలంలో తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు, తెలంగాణ యాస భాష, తెలంగాణ ఆత్మీయత ఎందరికో ఆదర్శంగా, ఆత్మీయంగా నిలుస్తున్నది. తెలంగాణకు పేరు ప్రఖ్యాతలు వచ్చే ప్రతీ సందర్భాన్ని అవహేళనతో చూడడం పరిపాటిగా మారిపోయింది. ఈ మధ్య తెలంగాణలో అనేక చిత్రాలు ఇక్కడి యాస భాషతో తీస్తున్నారు. ఒకప్పుడు సినిమాల్లో తక్కువగాచేసి చూపిన యాస భాషనే ఇప్పుడు గొప్పగామారి సినీ ప్రపంచంలో ఓ ట్రెండ్‌ను సృష్టిస్తున్నాయి. అటువంటి తరుణంలోనే ఓ సాధారణ నటులతో 'ఇడుపు కాయితం' అనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న సందర్భంగా తెలంగాణ భాషను అగౌరపరిచేలా ఆంధ్రలో డబ్బింగ్ చేస్తారా అంటూ వ్యంగ్యపు చేష్టలతో తెలంగాణ భాష గౌరవాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. తెలంగాణ గడ్డ ఎంతో ఆత్మీయత కలిగినది. ఈ గడ్డకు చేరదీసే గొప్ప గుణమే తప్ప ఈసడించుకోవడం తెలియదు. అటువంటి తెలంగాణ భాషపట్ల చిల్లర వ్యాఖ్యలు చేయడం అంటే తెలంగాణ గడ్డను అవమానించడమే అవుతుంది. ఆరు దశాబ్దాలు తెలంగాణ భాష, యాష, బతుకు మీద, భవిష్యత్తు మీద దాడి చేశారు ఆంధ్రపాలకులు. అయినా తెలంగాణ గడ్డ తెగింపుతో అస్తిత్వాన్ని కాపాడుకొని మళ్లీ ఆత్మీయతను పంచుతూ గర్వంగా నిలబడుతుంది. అటువంటి తరుణంలో భిన్న రంగాలలో వస్తున్న మార్పులతోపాటు సినీ రంగంలో ఈ ప్రాంత ప్రజల ఆత్మీయత, ప్రేమానురాగాలకు అద్దం పట్టేలా సినిమాలు వస్తున్నాయి. అటువంటి సినిమాలను ప్రజలూ గొప్పగా ఆదరిస్తున్నారు. అటువంటి తరుణంలో తెలంగాణ భాషను అవహేళనగా మాట్లాడడం నిజంగా దౌర్భగ్యం. తెలంగాణ భాషను వెక్కిరించడం అంటే తెలంగాణ సమాజాన్ని చిన్నచూపు చూడడమే అవుతుంది. సమాజంలో నివసించే వ్యక్తులు ఆదరించే సంస్కృతి, సంప్రదాయాలు, భాషతో ముడిపడిన బంధం. మనుషులను పరస్పరం గౌరవించుకునే సంప్రదాయం. ఆత్మీయతకు తెలంగాణ పెట్టింది పేరు. మానవత్వం కలిగిన నేల. ఈ నేలలో ఒకసారి తమ వారిగా భావిస్తే తన పొత్తిళ్లలో దాచుకుని ప్రేమను పంచే గుణం గల నేల. అటువంటి తెలంగాణ నేల అనేకమైన సంప్రదాయాలకు, సంస్కృతి అద్దం పట్టే విధంగా ఉంటుంది. అటువంటి తెగువగల నేల తెలంగాణ యాసభాషలతో గొప్ప బలగాన్ని సంపాదిస్తుంది. విభిన్నమైన ఆధునికతతో దూసుకెళ్ళే దేశాలు తమ మాతృభాషను గౌరవిస్తాయి. అందుకే మన దేశంలోనూ అభివృద్ధికి భాషను జోడించాలి. కానీ ప్రాథమిక స్థాయి నుంచి ఆంగ్లం లేకపోతే బతకడం కష్టమనే భావన ఏర్పరుస్తున్నారు. విదేశీ భాష అవసరమే కానీ అది ఉపాధి కోసమే అని గుర్తించుకోవాలి. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడక ముందు ఈ ప్రాంతం పేర్లను తెరమీద చూసుకునే అవకాశాలు తక్కువ. కానీ నేడు ఇక్కడి లోకేషన్లు, ఇక్కడి భాష కు, కిరీటం దక్కినట్లుంది. బలగం సినిమాలో కూడా ఇక్కడి సంప్రదాయాన్ని, సంస్కృతిని కళ్లకు కట్టినట్టు చూపారు. ప్రపంచంలో ఏ మూలన వెళ్లిన సంస్కృతి సంప్రదాయా లకు భారతదేశాన్ని గొప్పగా ఆదరిస్తారు. అంతటి విశిష్టమైన పేరు కలిగిన దేశంలో మన తెలంగాణలో మన భాషకు మరింత డిమాండ్ వచ్చేలా, ఆదరణ ఎప్పటికీ తగ్గకుండా ఉండకుండా ఉండేందుకు ఇటువంటి ప్రయోగాత్మకమైన చిత్రాలు రావాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సంస్కృతి తరిగిపోకుండా కృషి చేయాలి. మాతృభాషను డిమాండ్ పెరిగేలా చేస్తున్నామంటే.. మన సంస్కృతి, సాంప్ర దాయాలకు మరింత ఆదరణ పెరిగేలా చేయడమే అని భావించాలి. మన తల్లిని మనం గౌరవిం చుకున్నట్టే. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు మన వారసత్వ సంపద ఆ సంపదను రాబోయే తరాలకు పంచుతూ.. మరింత డిమాండ్ పెంచేలా కృషి చేయాలి.

# భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

న్యూఢిల్లీ :

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండిస్ట్రీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండిస్ట్రీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



## కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

# కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

## చర్యలు ప్రారంభించిన టిసిఎస్

న్యూఢిల్లీ :

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది.

ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

## గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10–15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

# పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

అమరావతి :

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎస్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎస్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

## రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.

# చర్లపల్లి ఎంపీపీఎస్‌లో అక్షరాభ్యాసం.. ప్రభుత్వ విద్యకు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మద్దతు





**నల్లగొండ, జులై 3 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

చర్లపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్‌లో ప్రీ-ప్రైమరీ విద్యార్థుల అక్షరాభ్యాస కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎస్. ఫణికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల జీవితానికి ప్రీ-ప్రైమరీ విద్యే బలమైన పునాది అని పేర్కొన్నారు. నాణ్యమైన బోధన, ఆధునిక సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు పోటీగా నిలుస్తున్నాయని అన్నారు. అక్షరాభ్యాసం కేవలం విద్య ప్రారంభం మాత్రమే కాకుండా భవిష్యత్ విజయాలకు తొలి మెట్టు అని చెప్పారు. పిల్లలపై ఒత్తిడి కాకుండా వారి ప్రతిభను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రేమ, అంకితభావంతో బోధించే ఉపాధ్యాయులే సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఆర్టీయూ నాయకత్వాన్ని ఎమ్మెల్సీ అభినందించారు. పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విలువలతో కూడిన విద్య అవసరమని అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి అరుంధతి, పీఆర్టీయూ జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి అతిథులను ఘనంగా సన్మానించారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకు పోరాటాలే మార్గం: పల్లా దేవేందర్ రెడ్డి





**నల్లగొండ, జులై 3 ( అన్వేషనేత్రం ప్రతినిధి) :**

కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ నిరంతరం రాజీలేని పోరాటాలు కొనసాగిస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ముక్దూం భవన్‌లో నిర్వహించిన ఏఐటీయూసీ నల్లగొండ నియోజకవర్గ 5వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల శ్రమ దోపిడీ పెరుగుతోందని ఆయన విమర్శించారు. దశాబ్దాల పోరాట ఫలితంగా కార్మికులు సాధించుకున్న హక్కులు కేంద్ర ప్రభుత్వ విధానాలతో క్రమంగా కనుమరుగవుతున్నాయని ఆరోపించారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల కార్మికులు బానిసల్లా పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రపంచీకరణ, మతోన్మాద రాజకీయాలు, కార్మిక చట్టాల మార్పులను వేగంగా అమలు చేస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం కార్మికులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందన్నారు. గతంలో ఉన్న చట్టాల వల్ల కనీస స్థాయిలోనైనా శ్రమకు తగిన ప్రతిఫలం లభించేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలకు వేల కోట్ల రూపాయల రాయితీలు ప్రకటిస్తున్న ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని విమర్శించారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు నిరంతరం పెరుగుతున్నా వాటిని నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ఈ భారం కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలపై పడుతోందని పేర్కొన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎన్. రామస్వామి, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు పబ్బు వీరస్వామి మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జూలై 19న గుర్రంపోడ్‌లో జరిగే నల్లగొండ జిల్లా ఏఐటీయూసీ మహాసభను కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షుడు కె.ఎస్. రెడ్డి అధ్యక్షత వహించగా, నియోజకవర్గ కార్యదర్శి విశ్వనాథుల లెనిన్, నాయకులు పెద్ది నాగరాజు, గుండె రవి, ఎం. నందం, బాసాని వెంకటయ్య, యూసుఫ్, జి. నరేందర్, పి. వెంకన్న, సీతారాములు, పద్మ, ఎల్లమ్మ, ఉశమ్మ, సబిత, వీరయ్య, విజేందర్ రెడ్డి, అన్వం పాల్గొన్నారు.

"ప్రజల కోసం నిరంతరం శ్రమించే మీలాంటి నాయకుడికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.మీరు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని......

"సేవే లక్ష్యంగా, ప్రజలే బలంగా ముందుకు సాగుతున్న మా ప్రియతమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు..
నేనావత్ దేవరన్ నాయక్
యువ నాయకులు-దేవరకొండ




# అత్యంత ఘనంగా దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి జన్మదిన వేడుకలు

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత గారు ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే బాలు నాయక్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు











పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారితో పాటు వారి సతీమణి శ్రీమతి జ్యోతి ప్రసన్న గారికి, కుమారుడు దేవరన్ నాయక్ గార్లను పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి, గజమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేసిన "నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత గారికి, నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.""ప్రజల ఆశీర్వాదం, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సహకారంతో దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి గ్రామ అభివృద్ధి, ప్రతి కుటుంబ సంక్షేమమే తన లక్ష్యమని పేర్కొన్నారు."ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉన్న కైలాష్ నేత గారు, దేవరకొండ నియోజకవర్గం అన్ని మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారుజన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో, హర్షాతిరేకాల మధ్య అత్యంత ఘనంగా జరిగాయి.

# కొండమల్లేపల్లిలో ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి జన్మదినోత్సవం సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం

దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ప్రజల అభిమాన నాయకులు, గౌరవ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్







ఇండియా (చీూఖ×) ఆధ్వర్యంలో ఘనంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి నేనావత్ జ్యోతి ప్రసన్న బాలు నాయక్ గారు, యువజన నాయకులు శ్రీ నేనావత్ దేవరన్ నాయక్ గారు హాజరై రక్తదాతలను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రక్తదానం మహాదానమని, ఒక వ్యక్తి చేసిన రక్తదానం అనేకమంది ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. యువత సేవా భావంతో ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పెద్దఎత్తున పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం అభినందనీయమని వారు తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే బాలు నాయక్ గారి ఆశయాలకు అనుగుణంగా యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం సంతోషకరమని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో యువకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన చీూఖ× నాయకులు, వైద్య సిబ్బంది, రక్తదాతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, చీూఖ× నాయకులు, యువజన ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, వైద్య సిబ్బంది, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



గౌరవ దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి జన్మదిన శుభ సందర్భంగా గుడిపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావిళ్ళ లక్ష్మీనారాయణ గారి ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి టపాకులతో సంబరాలు జరుపుకోవడం జరిగింది

ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపల్లి మాజీ సర్పంచ్ శ్రీలం శేఖర్ రెడ్డి , సింగరాజుపల్లి సర్పంచ్ సూరబోయిన శ్రీనివాసులు, రోడ్ల కళ్ళు సర్పంచ్ మారేపల్లి మహేష్, మాజీ మండల అధ్యక్షులు చంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



చిర్ర దయాకర్ రెడ్డి, సీనియర్ బోయ సుధాకర్ రెడ్డి, విదిన కాంగ్రెస్ గుడుపల్లి మండల



అధ్యక్షులు కుర్ర బాలకృష్ణ చౌహాన్ సముద్రాల పరమేష్,ఇటిక్యాల కృష్ణమోహన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి ొంవశ్రీట, సీనియర్ నాయకులు ఎర్ర వెంకటయ్య, భూతం పెద్ద సైదులు, ఎస్వీటి, అనిల్ రెడ్డి, యువ నాయకులు మహేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గ్రామ ప్రజలు బాలు నాయక్ అభిమానులు తదితరులు భారీ ఎత్తున పాల్గొని జన్మదిన సంబరాలు జరుపుకోవడం జరిగింది



# నల్గొండ జిల్లా డీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా వంగూరి శ్రవణ్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్‌గా బండపాలెం గ్రామానికి చెందిన వంగూరి శోభన్ బాబు (శ్రవణ్) గారు నియమితులైన సందర్భంగా, నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గౌరవ శ్రీ వేముల వీరేశం గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వంగూరి శోభన్ బాబు (శ్రవణ్) గారు ప్రభుత్వ విప్ వేముల వీరేశం గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు...అనంతరం, డీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్‌గా నియామక పత్రాన్ని గ్రామ సర్పంచ్ పెండ్యాల



శ్రీనివాస్ రావు గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం గారు అందజేసి, వంగూరి శోభన్ బాబు (శ్రవణ్) గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు....ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వంగూరి ప్రసాద్ మాదిగ వంగూరి నర్సింహా వంగూరి సురేష్ హేమలత వార్డ్ మెంబెర్ వంగూరి అశోక్ యాత్ కాంగ్రెస్ నాయకులు వంగూరి నకిరేకంటి అనిల్ ఆర్ట్స్ శేన్నం శశాంక్ వెంకటేష్ బొజ్జ గిరి బొజ్జ చంటి తదితరులు పాల్గొన్నారు....

# ఈరోజు సంతోష్ నగర్ 5వ వార్డు నందు గణన ఫారం



ఓటు నమోదు కార్యక్రమం ఫామ్ నింపడం
నిర్వహించడం జరుగుతుంది
కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరుగుతుంది
ఈ కార్యక్రమంలో చిట్యాలమున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు

# ఆర్ అండ్ బి శాఖపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సుదీర్ఘ సమీక్ష

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో "న భూతో న భవిష్యతి" రీతిలో రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్లు





ఈ జూలై నెలలో 10 ప్యాకేజీల పనులు ప్రారంభంఇప్పటికే ప్రారంభమైన ప్యాకేజ్-2లోని నల్లగొండ-మహబూబ్ నగర్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలివర్షాకాలం పూర్తి అయిన తర్వాత మూడు షిఫ్టుల్లో(రాత్రి వేళల్లో కూడా) రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలిఈనెల 6న కరీంనగర్ జిల్లా హ్యామ్,జ=ఖీ రోడ్ల పనులకు శంకుస్థాపననూతన హై కోర్టు భవనం,ఉస్మానియా ఆసుపత్రి డిసెంబర్ 2027కు పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం చేయాల్సిందే..టిమ్స్,నిమ్స్,వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా పని చేయాలిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టుల్లో టెక్నికల్ నాలెడ్జ్ ఉండి,మనసుపెట్టి పనిచేసే కమిట్మెంట్ ఉన్న ఇంజనీర్లను నియమించాలిఈ వారం నుండే ఆకస్మిక సైట్ విజిట్స్ చేస్తా... నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు- ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి బాసర,భద్రాచలం ఆలయ నిర్మాణ పనుల పురోగతి,గోదావరి పుష్కరాల కోసం ఆర్ అండ్ బి ఏర్పాట్లపై ఆరా...హైదరాబాద్(సెక్రటేరియట్):ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు పనుల పురోగతిపై డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ బి లోని విభాగాల వారీగా పనుల పురోగతిపై కూలంకషంగా చర్చించిన మంత్రి,చేపట్టిన కీలక పనులు ఏ దశల్లో ఉన్నాయో అధికారులను ఆరా తీశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో "న భూతో న భవిష్యతి" రీతిలో రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణానికి సంకల్పించామని,అందులో భాగంగా జూన్ 28న నల్లగొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర హ్యామ్ రోడ్ల పనుల పైలాన్ ఆవిష్కరణ చేసుకుని,పనులు ప్రారంభించామని మంత్రి పేర్కొన్నారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో ఏ మూలన చూసిన నాణ్యమైన ఆర్ అండ్ బి డబుల్ రోడ్లు వినియోగంలోకి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. "మంచి రోడ్డు – ప్రగతికి సూచిక" అని తాను బలంగా విశ్వసిస్తానని, దీంతో పల్లె పట్టణాలకు కనెక్టివిటీ పెరిగి,గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే స్థానికంగానే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.మొదటి ఫేజ్ లో సుమారు 13వేల కోట్లతో 6092 కి.మీ రోడ్ల పనులు 34 ప్యాకేజీల్లో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనుండగా..ఈ జూలై నెలలోనే 10 ప్యాకేజీల పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్యాకేజ్-2లో సుమారు 155 కోట్ల అంచనా వ్యయంతో 42కి.మీ పొడవుగల నల్లగొండ-మహబూబ్ నగర్ డబుల్ రోడ్డు పనులు ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో పనుల్లో వేగం పెంచాలన్నారు.ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు ఆశించిన స్థాయిలో లేవని,అయినా..వర్షాకాలం పూర్తి అయిన తర్వాత మూడు షిఫ్టుల్లో(రాత్రి వేళల్లో కూడా) రోడ్ల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణం కోసం నిష్ణాతులై, నిరంతరం ఫీల్డ్ లో ఉండే ఇంజనీర్లను ఎంపిక చేసి,ప్యాకేజీల వారిగా పనుల బాధ్యతలు అప్పజెప్పాలని,పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయించడం చీఫ్ ఇంజనీర్ల బాధ్యతేనని మంత్రి స్పష్టం చేశారు.ఈనెల 6న కరీంనగర్ జిల్లాలో చేపట్టే హ్యామ్,జ=ఖీ రోడ్ల పనులకు ఆ జిల్లా మంత్రులు,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. అందుకు సంబంధిత ఏర్పాట్లు చూడాలని సి.ఈ లు బి.వి రావు,వసంత్ నాయక్ లను ప్రత్యేకంగా ఆదేశించారు.

**కొత్త హై కోర్టు,ఉస్మానియా ఆసుపత్రి 2027 డిసెంబర్ లో ప్రారంభం:**

రాజేంద్ర నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హై కోర్టు భవనం,జడ్జిల నివాస సముదాయ భవనాల నిర్మాణాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని,నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 16% పనులు పూర్తయ్యాయని సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి, నర్సింగ్ రావు వివరించగా.... మూడు షిఫ్టుల్లో నిర్మాణ పనులు జరగాలని,అందుకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచి, నిర్మాణ సంస్థతో సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలని మంత్రి వారిని ఆదేశించారు. అక్కడ ఆర్ అండ్ బి తరుపున నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న ఇంజనీర్ల సంఖ్యను పెంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 డిసెంబర్ నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.అట్లాగే ఉస్మానియా జనరల్ ఆసుపత్రి పనుల్లో ఇంకా వేగం పెరగాలని,ఇది కూడా డిసెంబర్ 2027 వరకు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారుసనత్ నగర్ టిమ్స్ ప్రారంభానికి సిద్ధం అయిందని,అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్,నిమ్స్ విస్తరణ,వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేసి అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు.


**ఈ ప్రాజెక్టుల్లో మనసుపెట్టి పనిచేసే ఇంజనీర్లను పెట్టండి:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టుల్లో టెక్నికల్ నాలెడ్జ్ ఉండి,మనసుపెట్టి పనిచేసే కమిట్మెంట్ ఉన్న ఇంజనీర్లను నియమించాలనీ మంత్రి సూచించారు.ఆకస్మిక సైట్ విజిట్...కఠిన చర్యలు:ఈ వారం నుండే నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో ఆకస్మిక సైట్ విజిట్స్ చేస్తానని..పనుల పురోగతిలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తన దృష్టికి వస్తే, ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని,కఠిన చర్యలు తప్పవని సున్నితంగా హెచ్చరించారు.బాసర,భద్రాచలం ఆలయ నిర్మాణ పనుల పురోగతి,గోదావరి పుష్కరాల కోసం ఆర్ అండ్ బి ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు..సంబంధిత ఆయా శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఆర్ అండ్ బి తరుపున నిర్మాణ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకొని పని చేయాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఈఎన్సి జయ భారతి,అన్ని విభాగాల సి.ఈ లు.. బి.వి రావు,రాజేశ్వర్ రెడ్డి,ధర్మారెడ్డి, వసంత్ నాయక్,వనజ,రాజేందర్,నర్సింగ్ రావు పలువురు ఆర్ అండ్ బి ఇంజనీర్లు పాల్గొన్నారు.

# చర్లపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ప్యానల్ అభ్యర్థులు ఎంపిక

## ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్యానల్ అభ్యర్థులు నేడు నామినేషన్లు దాఖలు చేశారు.





**నల్లగొండ, జులై 3 ( అన్వేషననేత్రం ప్రతినిధి ) :**

చైర్మన్ అభ్యర్థిగా ముషం రవి (తండ్రి:సాంబయ్య) నామినేషన్ దాఖలు చేయగా, డైరెక్టర్ అభ్యర్థులుగా గంజి రమేష్ (తండ్రి: బక్కయ్య), గంజి రమేష్ (తండ్రి: ఈశ్వరయ్య), రాపోలు గణేష్ (తండ్రి: రంగయ్య శ్రీశైలం), చిట్టిపోడు రమేష్ (తండ్రి: పుల్లయ్య), గంజి సురేందర్ (తండ్రి: వెంకయ్య), రాపోలు శేషమ్మ, గంజి వెంకమ్మ నామినేషన్లు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాపోలు శ్రీనివాసులు, రాపోలు శంకర్ వేణుబాబు, గుర్రం నరేందర్, గంజి రమేష్ (చుక్కయ్య), గంజి పాండరి, సిహెచ్ కిరణ్, రాజు తదితరులు పాల్గొని అభ్యర్థులకు తమ మద్దతు తెలిపారు.


# ఎస్ఐఆర్ అవగాహన లోపంతో జిల్లా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

## 7.12 లక్షల మంది ఓటర్లున్న జగిత్యాల జిల్లాలో గందరగోళం.

## బీఎల్ఏలు, బీఎల్ఓలకూ స్పష్టమైన మార్గదర్శకాలు కరువు.

**జూలై 03,అన్వేషణ నేత్రం, జగిత్యాల జిల్లా ప్రతినిధి.**



ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో అవగాహన లోపం కారణంగా 7,12,710 మంది ఓటర్లున్న జగిత్యాల జిల్లాలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, ప్రజలకు సరైన అవగాహన కల్పించకపోవడంతో అయోమయం నెలకొన్నట్లు తెలుస్తోంది. 2024 ఓటర్ల జాబితా ప్రకారం కోరుట్ల నియోజకవర్గంలో 2,45,298 మంది, జగిత్యాల నియోజకవర్గంలో 2,36,675 మంది, ధర్మపురి నియోజకవర్గంలో 2,30,786 మంది ఓటర్లు ఉన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై స్పష్టమైన సమాచారం లేకపోవడంతో పాటు, పలు ప్రాంతాల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కూడా పూర్తి స్థాయి మార్గదర్శకాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. దీంతో దరఖాస్తుల నింపడం, అవసరమైన పత్రాల సమర్పణ, కుటుంబ సభ్యుల వివరాల నమోదు, ఓటరు వివరాల ధృవీకరణ, సందేహాల నివృత్తి వంటి అంశాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలు, మండలాలు, పట్టణాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించకపోవడంతో ప్రతిరోజూ అనేక మంది ఓటర్లు గ్రామ పంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఒకే అంశంపై వేర్వేరు సూచనలు అందుతున్నాయని, దీనివల్ల గందరగోళం మరింత పెరుగుతోందని ప్రజలు పేర్కొంటున్నారు.జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా సాగాలంటే ఎన్నికల శాఖ వెంటనే గ్రామ, వార్డు, మండల స్థాయిలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని, బీఎల్ఓలు, బీఎల్ఏలకు సమగ్ర శిక్షణ ఇవ్వాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల సందేహాలను వెంటనే నివృత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఓటరు హక్కును పరిరక్షించాలంటే ఎస్ఐఆర్‌పై ప్రతి ఓటరికి, ప్రతి బీఎల్ఓకు, ప్రతి బీఎల్ఏకు స్పష్టమైన అవగాహన కల్పించడం అత్యవసరమని జిల్లా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 3వ డివిజన్ ఎన్జీవోస్ కాలనీలో లో-వోల్టేజ్ సమస్యకు తెర

## కార్పొరేటర్ శ్రీమతి మల్లేశ్వరి అశోక్ చంద్ర చొరవతో విద్యుత్ శాఖ సమన్వయం

**నల్లగొండ, జులై 3 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

3వ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీలో ఎన్నో ఏళ్లుగా ప్రజలను వేధిస్తున్న లో-వోల్టేజ్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ స్తంభాల కారణంగా చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు అడ్డుగా మారి తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, పవర్ ట్రిప్పింగ్, తక్కువ వోల్టేజ్ వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో గృహోపకరణాలు సక్రమంగా పనిచేయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గుర్తించిన 3వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మల్లేశ్వరి అశోక్ చంద్ర స్వయంగా చొరవ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ పనులను వేగవంతం చేశారు. సంబంధిత అధికారులతో పలుమార్లు చర్చించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టడంతో విద్యుత్ స్తంభాల మార్పు, లైన్ల సర్దుబాటు తదితర పనులు పూర్తయ్యాయి. దీంతో ఎన్నో రోజులుగా లో-వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ఎన్జీవోస్ కాలనీ ప్రజలకు ఉపశమనం లభించింది. సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన కార్పొరేటర్ శ్రీమతి మల్లేశ్వరి అశోక్ చంద్రతో పాటు సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు కాలనీ వాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు.



# అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పిసిసిఎఫ్ వినయ్ కుమార్

అటవీదళాల నూతన ప్రధాన సంరక్షణాధికారికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సురేఖ







అటవీ సంపద పరిరక్షణ, పచ్చదనం పెంపుదల పై ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణను అమలు చేయాలని నూతన పిసిసిఎఫ్ కు దిశానిర్దేశంఅటవీ సంపద సంరక్షణకు విశేష కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందికి ప్రభుత్వం వార్షిక అవార్డుల ఉత్తర్వులు జారీచేయడంలో చొరవ చూపినందుకుగాను మంత్రి సురేఖకు ధన్యవాదాలు తెలిపిన పిసిసిఎఫ్ తనను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ పిసిసిఎఫ్ శ్రీమతి సువర్ణను చీరతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపి, అటవీశాఖకు సువర్ణ అందించిన విశిష్ట సేవలను కొనియాడిన మంత్రి సురేఖరాష్ట్ర అటవీదళాల నూతన ప్రధాన సంరక్షణాధికారి (పిసిసిఎఫ్)గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కుమార్ ఈ రోజు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారిని జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అటవీ సంపద పరిరక్షణ, అటవీ విస్తీర్ణం పెంపు, జీవ వైవిధ్య సంరక్షణ, సామాజిక అటవీ కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించడం, ప్రభుత్వ లక్ష్యాలు, అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, తదితర అంశాలపై వీరిరువురు సమగ్రంగా చర్చించారు.అటవీ సంపదను భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సురేఖ పిసిసిఎఫ్ కు సూచించారు. అటవీ శాఖ కార్యక్రమాల అమలులో సాంకేతికత వినియోగం, అటవీ రక్షణ చర్యల బలోపేతం, పచ్చదనం పెంపుదల, అటవీ అభివృద్ధికి సంబంధించిన కార్యాచరణను మరింత వేగవంతం చేయాలని మంత్రి వినయ్ కుమార్ కు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అటవీ శాఖ పూర్తి నిబద్ధతతో పనిచేస్తుందని పీసీసీఎఫ్ వినయ్ కుమార్ ఈ సందర్భంగా మంత్రికి హామీ ఇచ్చారు. అడవుల సంరక్షణకు అహర్నిశలు కృషి చేస్తూ, అటవీ సంపదను కాపాడుతున్న అటవీ అధికారులు, సిబ్బందికి ప్రతి ఏటా అవార్డులు, నగదు ప్రోత్సహకాలు అందించేలా చర్యలు చేపట్టినందుకుగాను పిసిసిఎఫ్ వినయ్ కుమార్ మంత్రి సురేఖ గారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అటవీ రంగంలో ఈ చర్య మైలురాయిగా నిలుస్తుందని, అటవీ సిబ్బంది సేవలకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవానికి ఇది నిదర్శనమని ఆయన అన్నారు. మాజీ పిసిసిఎఫ్ ను సత్కరించి, అభినందలను తెలిపిన మంత్రి కొండా సురేఖపదవీ విరమణ తర్వాత తనను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ పిసిసిఎఫ్ శ్రీమతి సువర్ణను మంత్రి కొండా సురేఖ చీరతో సత్కరించి, అభినందించారు. అటవీ శాఖకు ఆమె అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. పదవీవిరమానంతర జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.











రోడ్డు నిర్మాణం పనులలో భాగంగా కనగల్ మండల కేంద్రం లో ఉన్న డాక్టర్ దీ.= అంబేద్కర్ గారి విగ్రహాన్ని తొలగించడం లో అజాగ్రత్తతో విగ్రహం డామేజ్ చేయడం జరిగిందని ఇట్టి విషయం తెలుసుకున్న. బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాకీ నరసింహా గారు. ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని దీనికి బాధ్యులైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కనగల్ౖౖౖూా లో పిర్యాదు చేయడం జరిగింది . ఆర్ అండ్ బి .ఏ ఈ గారు స్పందించి కొత్త కౌంశ్య విగ్రహం 6 నెలల్లో పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కానీ అంబేద్కర్ గారి విగ్రహాన్ని తొలగించడంలో బాధ్యత లేకుండా ప్లానింగ్ లేకుండా విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో బీజేపీ కనగల్ మండల అధ్యక్షులు పర్సనబోయిన బిక్షం గారు.రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పిండి పాపి రెడ్డి గారు,రాష్ట్ర నాయకులు గోలి ప్రభాకర్ గారు, మండల ప్రధాన కార్యదర్శి పంతంగి సైదులు గౌడ్ గారు,కట్ట హరిబాబు గారు,మండల సోషల్ మీడియా కన్వీనర్ దుర్గ ప్రసాద్ గారు, పెరిక నరసింహ గారు, దాసరి ఈశ్వర్ గారు, తదితరులు పాల్గొన్నారు.



“ఈరోజు ఇందిరా భవన్, గాంధీ భవన్ లో నిర్వహించిన ‘ప్రజలతో ముఖాముఖి’ కార్యక్రమంలో భాగంగా, గౌరవనీయులైన మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి వినతి పత్రాలను (అర్జీలను) స్వీకరించారు.?ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్, ప్రజలతో ముఖాముఖి ఇంచార్జ్ శ్రీ జగదీశ్వర్ రావు గారు, కన్వీనర్ శ్రీ గాలిరెడ్డి గారు, మరియు కమిటీ సభ్యులు శ్రీ వంశీ కృష్ణ పెండ్యాల, శ్రీమతి హైమావతి గారు, మరియు శ్రీ సంతోష్ ముదిరాజు గారు పాల్గొని, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్సీ, టిపిసిసి అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గారి సహకారంతో, సంబందిత అధికారులను కలిసి ఈ సమస్యల కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.



ఈరోజు రంగారెడ్డి జిల్లా పరిధిలోని షాద్నగర్ నియోజకవర్గంలోనీ హెడ్ క్వార్టర్స్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న ముఖ్య దళిత కాంగ్రెస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన. రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ గారి పిలుపు మేరకు. షాద్నగర్ నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కర్రోళ్ళ సురేందర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలో గల వివిధ మండలాల మరియు మున్సిపాలిటీల ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ లు మరియు వైస్ చైర్మన్ లు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గారు మాట్లాడుతూ నూతన కమిటీల నియమాకంలో భాగంగా పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజవర్గం చైర్మన్ కర్రోల్ల సురేందర్ గారు స్పందిస్తూ. జిల్లా చైర్మన్ గారికి అన్ని విధాలుగా సహకారమందిస్తామని. నూతన కమిటీ విషయంలో త్వరలోనే పూర్తి జాబితా అందిస్తామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కర్రోళ్ల సురేందర్ గారు, మరియు సీనియర్ నాయకులు పెద్దలు సిద్ధార్థ గారు, వైస్ చైర్మన్ నేదునూరు శీను గారు, మరియు ఫారుక్నగర్ మండల చైర్మన్లలు సాయిలు,నందిగామ మండలం



చైర్మన్ అనంతయ్య గారు,చౌదరిగూడ మండల చైర్మన్ రవి,మున్సిపల్ టౌన్ చైర్మన్ సింగపాటి అనిల్ కుమార్,సీనియర్ నాయకులు జామ్గారి రవి మరియు నిర్దవెల్లి శ్రీను గారు,గడ్డం జంగయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.







యాదాద్రి భువనగిరి జిల్లా :-

రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ గంగదేవమ్మ తల్లి పండుగ మహోత్సవాలకు హాజరైన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గారు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించారు.





నకిరేకల్ మండలం :

మంగళపల్లి గ్రామానికి చెందిన గుణగంటి సురేష్ గౌడ్ - కవిత గార్ల నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## బిల్స్ గురించి వివరించి వినతిపత్రం

ఫ్రెండ్స్ ఈరోజు సెక్రటేరియట్ లో మీడియా సమావేశం సందర్భంగా డిప్యూటీ చీఫ్ మినిస్టర్



భట్టివిక్రమార్క మల్లు గారిని మన అసోసియేషన్ తరపున కలిసి మన బిల్స్ గురించి వివరించి వినతిపత్రం అందజేశాము. 2024నుండి బిల్స్ పెండింగులో ఉన్నాయని,మొత్తం బిల్స్ ఆర్థిక పరిస్థితులవల్ల ఆలస్యం అయినా ఆర్థిక శాఖలో పెండింగ్ బిల్స్ ఇప్పించాలని కోరడం జరిగింది. అనంతరం ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా గారిని కలిసి ఆర్థిక శాఖలో పెండింగులో ఉన్న బిల్స్ అయినా ఇప్పించాలని కోరాం. సానుకూలంగా స్పందించారు. డిప్యూటీ సిఎం అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని హామీ ఇచ్చారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట





## భూకంప బాధితుల కోసం నేమార్ భారీ విరాళం

బ్రెజిల్ ఫుట్‌బాల్ సంచలనం నేమార్ వెనిజులాలో సంభవించిన అత్యవసర రెస్క్యూ, మానవతా సహాయక చర్యల కోసం ఏకంగా 2,50,000 యూఎస్ డాలర్ల భారీ విరాళం ఇచ్చాడు. ఈ నిధులను భూకంప బాధితులకు తక్షణమే అవసరమైన ఫుడ్, తాగునీరు, మెడికల్ సప్లైస్, తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటు చేయడానికి ఉపయోగించనున్నారు. "నా హృదయం వెనిజులా ప్రజల కోసమే తపిస్తోంది" అని నేమార్ ఎమోషనల్ అయ్యాడు. తన వంతుగా ఇచ్చిన ఈ సాయం దారుణంగా దెబ్బతిన్న ఎన్నో కుటుంబాలకు ధైర్యాన్ని, ఉపశమనాన్ని ఇస్తుందని ఆశిస్తున్నట్లు నేమార్ చెప్పాడు. వెనిజులా నేషనల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ జార్జ్ రోడ్రిగ్జ్ అక్కడ జరిగిన నష్టాన్ని వివరించాడు. బుధవారం సంభవించిన భయంకరమైన ట్విన్ భూకంపాల (రెండు భారీ భూకంపాలు) వల్ల కనీసం 1,430 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విపత్తులో 3,238 మందికి పైగా తీవ్రంగా గాయపడగా, ఇళ్లు కోల్పోవడం వల్ల 3,142 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. రిక్టర్ స్కేలుపై 7.2, 7.5 తీవ్రతతో వచ్చిన ఈ భూకంపాల తర్వాత కూడా వందలాది ఆఫ్టర్ షాక్స్ వస్తుండటంతో రెస్క్యూ టీమ్స్ ప్రాణాలతో ఉన్న వారిని కాపాడటానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. భారీ మిషనరీ కొరత వల్ల సహాయక చర్యలు కాస్త స్లోగా సాగుతున్నాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో బ్రెజిల్ ఫ్యాన్స్ కు ఒక అదిరిపోయే స్పోర్ట్స్ అప్‌డేట్ అందింది. గాయం నుంచి కోలుకుంటున్న నేమార్ ప్రెజెంట్ పూర్తి ఫిట్‌నెస్ సాధించాడని, జపాన్‌తో జరగబోయే ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్ లో ఎక్కువ సమయం ఆడేందుకు రెడీ అయ్యాడని బ్రెజిల్ హెడ్ కోచ్ కార్లో అన్సెలొట్టి హింట్ ఇచ్చాడు. లాస్ట్ వీక్‌తో పోలిస్తే 34 ఏళ్ల నేమార్ ఫిట్‌నెస్ లెవెల్స్ అద్భుతంగా మెరుగయ్యాయని కోచ్ చెప్పాడు. వరల్డ్ కప్ ఫస్ట్ రెండు మ్యాచులకు దూరమైన నేమార్, స్కాట్లాండ్‌పై బ్రెజిల్ 3–0 తో సాధించిన విక్టరీలో లాస్ట్ 15 నిమిషాలు మాత్రమే సబ్‌స్టిట్యూట్ గా గ్రౌండ్ లోకి వచ్చాడు. ఇప్పుడు తను ఎక్కువ సేపు ఆడేందుకు వీలుగా రికవర్ అయ్యాడని కోచ్ క్లారిటీ ఇచ్చాడు. గ్రూప్–జ లో టాప్ పొజిషన్ లో నిలవడం ద్వారా బ్రెజిల్ టీమ్ వరల్డ్ కప్ హిస్టరీలోనే ఒక అరుదైన రికార్డును కంటిన్యూ చేసింది. వరుసగా 12 వరల్డ్ కప్ టోర్నమెంట్లలో గ్రూప్ స్టేజ్ లో టాపర్‌గా నిలిచిన ఏకైక జట్టుగా బ్రెజిల్ సరికొత్త హిస్టరీ క్రియేట్ చేసింది. 1982 వరల్డ్ కప్ నుంచి ఇప్పటివరకు ప్రతీసారి బ్రెజిల్ తమ గ్రూప్‌లో నంబర్ వన్ సీటును అస్సలు వదులుకోలేదు. ఈ అద్భుతమైన 44 ఏళ్ల గ్రూప్–స్టేజ్ డామినేషన్ ను బ్రెజిల్ సక్సెస్ ఫుల్ గా కాపాడుకుంది. నాకౌట్ లో జపాన్‌ను దెబ్బకొట్టడానికి నేమార్ ఎంట్రీ ఇవ్వడం టీమ్‌కు కొండంత బలాన్ని ఇస్తుందని మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

## రగ్బీ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ఛాంపియన్‌గా అవతరించిన హైదరాబాద్ హీరోస్!

హైదరాబాద్

గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన హెచ్ఎస్‌బీసీ రగ్బీ ప్రీమియర్ లీగ్ (ఆర్‌పీఎల్) రెండో సీజన్ ఫైనల్స్‌లో హైదరాబాద్ హీరోస్ జట్టు అద్భుతమైన ప్రదర్శనతో ముంబై డ్రీమర్స్‌ను 41–17 స్కోరుతో చిత్తు చేసి చాంపియన్‌గా అవతరించింది. ఆదివారం జరిగిన ఈ మెగా ఫైనల్ మ్యాచ్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జీఎంఆర్ స్పోర్ట్స్, రగ్బీ ఇండియా సంయుక్త అధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ భారతీయ రగ్బీకి కొత్త మైలురాయి అయింది. ప్రపంచ స్థాయి ఆటగాళ్లు, భారీ ప్రేక్షకులు, మహిళల లీగ్‌తో పాటు ఈ సీజన్ అన్ని విధాలా విజయవంతంగా ముగిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ హీరోస్ జట్టుకు ట్రోఫీని బహూకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, =+ చైర్మన్ శివసేనా రెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్‌ను వీక్షిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆటగాళ్ల స్ఫూర్తిని ప్రశంసించారు. ఈ ఈవెంట్ హైదరాబాద్‌ను క్రీడా హబ్‌గా మార్చడంలో కీలక పాత్ర పోషించింది. జీఎంఆర్ గ్రూప్ కార్పొరేట్ చైర్మన్ కిరణ్ కుమార్ గ్రాంధి, మెగాస్టార్ చిరంజీవి, పీవీ సింధు, మృణాళ్ ఠాకూర్ వంటి ప్రముఖులు కూడా ముగింపు వేడుకలకు హాజరై ఈ క్రీడను మరింత ఆకర్షణీయం చేశారు. హైదరాబాద్ హీరోస్ జట్టు ఫైనల్‌లో క్లినికల్ ప్రదర్శనతో ముంబైని అధిగమించింది.



## మ్యారేజ్ పుకార్లకు కావ్య మారన్ చెక్!

ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ అయిన కావ్య మారన్ వివాహానికి సంబంధించి ఒక కీలకమైన అప్‌డేట్ బయటపడింది. ఫేమస్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్‌తో ఆమె వివాహంపై ఖాయమైందని తెలుస్తోంది. అయితే, కావ్య వివాహం అకస్మాత్తుగా చర్చనీయాంశంగా ఎలా మారిందనే ప్రశ్న తలెత్తుతోంది. నిజానికి, అనిరుద్ధ మామ, నటుడు వైజీ మహేంద్ర, కావ్య, అనిరుద్ధల వివాహం గురించి మాట్లాడారు. కేపీటీవీకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో, అనిరుద్ధ వివాహం గురించిన ప్రశ్నకు వైజీ మహేంద్ర స్పందిస్తూ, "అనిరుద్ధ చాలా కూల్‌గా ఉండే అబ్బాయి.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## ఫ్యామిలీ డ్రామాకు తోడు క్రైమ్ థ్రిల్లర్


**ఆదర్శకుటుంబం స్టోరీపై చర్చ**


విక్టరీ వెంకటేష్ హీరోగా, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న ఆదర్శ కుటుంబంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు క్రైమ్ థ్రిల్లర్ అంశాలను జోడిస్తూ రూపొందుతున్న ఈ చిత్రం విడుదల తేదీని ఇటీవల చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

విక్టరీ వెంకటేష్ హీరోగా, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న ఆదర్శ కుటుంబంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికరమైన వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. సినిమాలో సుదీర్ఘంగా సాగే ఓ ట్రైన్ ఎపిసోడ్‌ను ప్రత్యేకంగా రూపొందించారట. సిట్యుయేషనల్ కామెడీతో నిండిన ఈ సన్నివేశం ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఇటీవలే ఈ ఎపిసోడ్ చిత్రీకరణ పూర్తయిందని, ఇందులో వెంకటేష్ తనదైన కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లను వినోదాత్మకంగా తెరకెక్కించడంలో త్రివిక్రమ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. మరోవైపు కామెడీ, భావోద్వేగ సన్నివేశాల్లో వెంకటేష్‌కు ఉన్న టైమింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ సినిమాను హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ఇటీవల ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్లు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో, ఈ సినిమాపై కూడా మంచి అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం 'ఆదర్శ కుటుంబం' షూటింగ్ శరవేగంగా కొనసాగుతున్నట్లు సమాచారం.

## వారణాసి మేజర్ షూటింగ్ పూర్తి

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ చిత్రం 'వారణాసి' గురించి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఫ్రాన్స్‌లో జరిగిన 'ఆర్ఆర్ఆర్' రీ–రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న రాజమౌళి ఈ వారణాసి సినిమా విషయాలపై స్పందించాడు. ఈ చిత్రానికి సంబంధించిన మేజర్ యాక్షన్ ఎపిసోడ్స్ షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని, కేవలం 80 రోజుల టాకీ, చిన్నపాటి బ్యాలెన్స్ షూటింగ్ మాత్రమే మిగిలి ఉందని ఆయన స్పష్టం చేశారు. నిర్మాత పక్కనే ఉన్నందున ఎక్కువ విషయాలు చెప్పలేనని నవ్వుతూనే, ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ కల్లా పూర్తి షూటింగ్‌ను ముగించేలాప్లాన్ చేస్తున్నట్లు రాజమౌళి పేర్కొన్నారు. మహేష్ బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంకా చోప్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం, అనుకున్న సమయానికే అంటే ఏప్రిల్ 7, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. ఈ సినిమా కథాంశం గురించి వస్తున్న అప్‌డేట్స్ ప్రకారం, ఇది ఒక శివ భక్తుడి చుట్టూ తిరిగే అద్భుతమైన టైమ్–ట్రావెల్ అడ్వెంచర్ డ్రామా. విశ్వంలోనే అత్యంత శక్తివంతమైన ఒక అద్భుత వస్తువును కనుగొనడానికి శతాబ్దాల కాలంలో సాగే ప్రయాణమే ఈ చిత్రం.



## టాక్సిక్ నుంచి లేడీస్ అండీస్ గ్లింప్స్ విడుదల

రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ గ్లింప్స్ ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్న హై–బడ్జెట్ చిత్రం 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్–అప్స్'. ఇప్పటివరకు యష్ లుక్స్, యాక్షన్‌తోనే సెన్సేషన్ క్రియేట్ చేసిన మేకర్స్, తాజాగా ఈ చిత్రంలోని పవర్‌ఫుల్ మహిళా పాత్రలను పరిచయం చేస్తూ మరింత బోల్డ్‌గా 'లేడీస్ అండ్ లేడీస్' గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ ఊహించని విధంగా అత్యంత బోల్డ్, రా అండ్ రస్టిక్ విజువల్స్‌తో సాగింది. చిత్రంలో నటిస్తున్న లేడీస్ అందరినీ గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో ఎంతో పవర్‌ఫుల్‌గా ప్రెజెంట్ చేశారు. నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషి, తారా సుతారియా, మరియు రుక్మిణి వసంత్ లతో కూడిన ఈ భారీ లేడీ కాస్టింగ్ గ్లింప్స్‌లో మునుపెన్నడూ చూడని బోల్డ్ అవతార్లలో కనిపించి షాక్ ఇచ్చారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అద్భుతమైన విజువల్స్ ఈ గ్లింప్స్‌ను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. 'డాడీ ఈజ్ హోమ్' అంటూ యష్ ఎంతటి పవర్‌ను చూపించాడో, ఈ లేడీ గ్యాంగ్ అంతకంటే ఎక్కువ 'టాక్సిక్'గా ఉండబోతోందని ఈ గ్లింప్స్ ద్వారా స్పష్టమైంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434